విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 04, ఫిబ్రవరి 2024

భోజన పథకం మెస్ చార్జీలు,కార్మికుల వేతనాలు పెంచుతూ అసెంబ్లీలో తక్షణమే ప్రకటన చేయాలి

ఏపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్‌బాబు

విశాలాంధ్ర-వెలుగోడు : జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థి మెస్‌చార్జీలు పెంచాలని, అందులో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాల పెంచాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగోడు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో భోజన కార్మికులతో వారి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇబ్బంది పెట్టిన ముఖ్యమంత్రి ఇప్పటికైనా మహిళాకార్మికుల పట్ల పక్షపాత ధోరణి మానుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా గత 20 ఏళ్ల నుండి మధ్యాహ్న భోజన పథకంలో మహిళా కార్మికులు గౌరవ వేతనం పేరుతో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టారని ఇప్పుడున్న పరిస్థితుల్లో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల జగనన్న గోరుముద్ద పథకానికి ఇచ్చే మెస్ చార్జీలు పెంచక పోవడం వల్ల ఏ మూలకూ సరిపోవడం లేదని , కావున పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు మెస్ చార్జీలు పెంచాలని వారు కోరారు. 2019 సంవత్సరంలో కార్మికులు ఆందోళన ఫలితంగా రెండు వేల రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారని ఇంతవరకు వారికి వేతనాలు పెంపుదల చేయలేదన్నారు. జగనన్న గోరుముద్ద పథకం వల్ల కార్మికులు పని ఒత్తిడికి గురవుతున్నారని , కావున వారికి వేతనాలు పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, రాజకీయ వేధింపులు అరికట్టేందుకు వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.. 60 సంవత్సరాలు దాటిన మధ్యాహ్న భోజన కార్మిక మహిళలకు ప్రత్యేక పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఏఎస్ఐ , పి.ఐ సౌకర్యం కల్పించాలని ,రాగి జవ, గుడ్డు గత 12 నెలలు గా పిల్లలకు పెడుతున్నా వాటికి కుక్కింగ్ ఛార్జ్ లు నెలలుగా చెల్లించలేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల న్యాయమైన సమస్యలు విద్యార్థిని విద్యార్థులు కార్మికుల వేతనాలు పెంచి , నెలనెలా బిల్లులు వేతనాలు చెల్లించాలని వారు కోరారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న అసెంబ్లీ సమావేశాల్లో వేతనాల పెంపు ప్రకటన చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు రఫీ,ప్రమీలమ్మ, మద్దిలేటి, సరస్వతి, నరజహాన్, మాదవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లోడింగ్ కూలి మృతి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని ఇటిక్యాల గ్రామం కోళ్లఫారం ఎదురుగా జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాపరాల లోడింగ్ కూలి మృతి చెందాడు. వివరాల మేరకు కనకాద్రిపల్లికి చెందిన గుద్దేటి భాస్కర్‌రెడ్డి (61) నాపరాల ట్రాక్టర్ బోల్తా పడడంతో బండలు మీద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కొలిమిగుండ్ల సమీపంలోని నాపరాతి పాలిష్ ఫ్యాక్టరీలలో పాలిష్ అన్ కటింగ్ బండలను ట్రాక్టర్లో లోడింగ్ చేసేందుకు భాస్కర్ రెడ్డి కూలిగా వెళ్ళాడు. ట్రాక్టర్ ట్రాలీలో బండలను లోడింగ్ చేసుకొని కనకాద్రి పల్లి గ్రామం వైపు వస్తుండగా మార్గమధ్యలోని ఇటిక్యాల గ్రామం సమీపంలో రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని డ్రైవర్ తప్పించబోయి రహదారి పక్కన నిల బెట్టిన బుల్లెట్ బైకు మీదకు దూసుకెళ్లి రహదారిపై ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాలీలో కూర్చున్న భాస్కర్‌రెడ్డి రోడ్డుపై పడ్డాడు. ట్రాలీలోని బండలు అతని మీద పడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రధాన రహదారిపైనే ట్రాక్టర్ బోల్తా పడి బండలు రోడ్డుపై పడడంతో ట్రాఫిక్ కొద్దిసేపు నిలిచిపోయింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : సంక్షేమ వసతి గృహలలో విద్యనభ్యసించేవిద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారిణి చింతామణి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలోని హాస్టల్ నందు సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిన సమావేశంలో చింతామణి మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉత్తమవిద్యను అందించాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, పది తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగానే వసతిగృహాల వార్డన్లు విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దిలీప్ భాష, వార్డన్లు లక్ష్మీ బాయి, మధు, అమరేంద్ర నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ

విశాలాంధ్ర - బనగానపల్లె : వైసీపీ ప్రభుత్వం నిర్వహించేది మెగా డీఎస్సీ కాదని దగా డీఎస్సీ అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి విమర్శించారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ అని కేంద్ర ప్రభుత్వం 50,892 ఖాళీలు ఉన్నాయని గుర్తించగా 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అన్నారు. జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో మాత్రం 24శాతం ఉందని యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్యతో రాష్ట్రవ్యాప్తంగా 1745 యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని జగన్ సభ నిర్వహించేందుకు బస్సులు అవసరం కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు.

కష్ట పడి చదివితే లక్ష్యసాధన సాధ్యం

విశాలాంధ్ర-డోన్ : కష్ట పడి చదివితే లక్ష్యసాధన సాధ్యమవుతుందని ఎంపీపీ రాజ శేఖర్ రెడ్డి అన్నారు. ఉడుములపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేయుచున్న బి.రశ్మిత ఇటీవల వెలువడిన గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగం పొందారు. రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ అసిస్టెంట్గా నియామకము పొంది తహసిల్దార్ కార్యాలయం వెల్దుర్తికి పోస్టింగ్ ఇచ్చారు. దీంతో శనివారం ఎంపిపి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూనే మరో ఉద్యోగాన్ని పొందడం అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో ఒక ఉద్యోగాన్ని సాధించాలంటే ఎంతో పోటీతో కష్టపడాల్సి ఉంటుందని, కానీ రశ్మిత ఒకఉద్యోగం చేస్తూ... మరో ఉద్యోగాన్ని సాధించడం సంతోషకరంగా ఉందన్నారు. ఉడుములపాడు ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడంలో ఆమె కృషి ఎనలేదన్నారు.

మాజీ ఉప ప్రధాని అద్వానికి భారతరత్న

విశాలాంధ్ర-నంద్యాల : భారతీయ జనతా పార్టీ మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానికి భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించారు. ఈసందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు.

నరసింహ మాలాధారులకు అన్నదానం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో నరసింహస్వామి మాలాధారులకు అన్నదానం నిర్వహించారు. నరసింహస్వామి భక్త సేవా సమాజం అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో మాలాధారులకు శనివారం అన్నదానం నిర్వహించారు. అనంతరం మాలాధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు కొండయ్య, గురుస్వామీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు భారీగా తరలి రావాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 10న అనంతపురం నందు జరుగుతున్న సిద్ధం సభకు భారీగా తరలిరావాలని కార్యకర్తలకు ఉద్దేశించి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడానికి వైసీపీ సైనికులుగా సిద్ధం ఉండాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజా మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాధికారులు భాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-బేతంచెర్ల : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో తహసీల్దార్ బదిలీలు జరిగాయి. ఇందులో భాగంగా కడప జిల్లా అర్బన్‌లో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.జీవన్‌చంద్రశేఖర్ శనివారం బేతంచెర్ల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలలో రెవెన్యూశాఖ సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు.

ఎంపీడీవోగా బివి.రవి ప్రసాద్: అనంతపురం జిల్లా అగలి మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బివి. రవిప్రసాద్ బేతంచెర్ల ఎంపీడీవోగా శనివారం బాధ్యతలు చేపట్టారు. బేతంచెర్ల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న వెంగన్న కనగానపల్లె మండలానికి బదిలీపై వెళ్లారు.

పార్టీ సిద్ధాంతాలు గాలికొదిలేసిన వైసీపీ శ్రేణులు

వైసీపీ వర్సెస్ వైసీపీ
పదవుల కోసం పాకులాట
ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శల పర్వం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లాలో ఎమ్మెల్యే రవిచంద్రకిషోర్‌రెడ్డి అలాగే జడ్పిటిసి గోకుల కృష్ణారెడ్డి మధ్య గత 20 రోజుల నుండి వ్యక్తి వ్యక్తిగత విమర్శలతో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను గాలికి వదిలేశారు. వారి ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఆత్మగౌరవ యాత్ర అంటూ గోకుల కృష్ణారెడ్డి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తూ ధర్నాలంటూ,ఆత్మ గౌరవ యాత్రలం టూ విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఏటువంటి ఆరోపణలు చేయకుండా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై అలాగే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గంలో ప్రజలను సంప్రదిస్తూ వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు వెళ్లి తెలియజేస్తున్నారు. ప్రస్తుతం గోకుల కృష్ణారెడ్డి ప్రాంతీయ భేదాలను తెర పైకి తెచ్చి 20 ఏళ్ల నుంచి వైసీపీ పార్టీలో ఉంటూ ఇప్పుడు ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యేపై.. మాజీ మంత్రి శిల్పా మో హన్ రెడ్డి పై వ్యక్తి గత విమ ర్శలు చేయడం తప్పిదమని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. 20 ఏళ్ల నుండి శిల్పా మోహన్ రెడ్డి వెంట ఉంటూ ఆయన గెలుపు కోసం ఎంతో కృషి చేసిన వైసిపి జడ్పిటిసి సభ్యులు గోకుల కృష్ణారెడ్డి ప్రస్తుతము లోకల్ నాన్ లోకల్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఎమ్మెల్యేను విమర్శించడం ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయం కాదని ప్రజలు బహిరంగంగా చర్చించు కుంటున్నారు. ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డికి వ్యతిరేకంగా శనివారం మండల పరిధిలోని భీమవరంలో తలపెట్టిన ధర్నాను ఎటువంటి అనుమతులు లేవని పోలీసులు అడ్డగించడం ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామ సర్పంచ భక్తవత్సలమ్మ కుమారుని కోసం దీక్ష చేపట్టారు. దీంతో భీమవరంలో పోలీసులు పెద్దఎత్తున చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఆందోళన చెందుతున్నారు .కానీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎటువంటి విమర్శలను పట్టించుకోకుండా నియోజకవర్గంలో సుడిగాలిల పర్యటిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల మద్దతు కోరుతున్నారు. ప్రధానంగా ఎన్నికల సమయానికి ఏమి జరుగుతుందో వైసిపి వర్సెస్ వైసీపీ వర్గపోరు ఈదశకి వెళుతుందో వైసీపీ అధినాయకత్వానికి ఈ సమస్య కాస్త తలనొప్పిగా మారినట్లు సమాచారం.

ఆసరా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోయిలకుంట్ల శనివారం పట్టణంలోని వి.ఆర్.ఎన్.ఆర్.ఫంక్షన్ హాల్‌లో నాలుగో విడత వైయస్సార్ ఆసరాపథకం ద్వారా 6,445 వేల మంది మహిళలకు పొదుపు రుణమాఫీ మెగా చెక్కును పొదుపు సంఘాల మహిళలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా మహిళలకు దశల వారీగా పొదుపు రుణమాఫీ చేస్తానని చెప్పిన హామీని వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు దఫాలుగా 24 వేల కోట్ల రూపాయల పొదుపు రుణాన్ని మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పొదుపు సంఘాల మహిళలను కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదుపు సంఘాల గ్రువుల సభ్యులు పాల్గొన్నారు.

శిరివెళ్ల : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నాలుగవ విడత ఆసరా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి ఏపీఎం పుణ్యవతి అధ్యక్షతన రూ.8,31 కోట్ల చెక్కును డ్వాక్రా మహిళలకు శనివారం అందజేశారు. ఆసరా సంబరాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్ర రెడ్డికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజాఫర్ హుసేన్ ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, మండల వైసీపీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారికి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. శిరివెళ్ల మండలంలోని 972 స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఆసరా మెగా చెక్కును అక్కా చెల్లెమ్మలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

స్పందన అర్జీపై డీఎల్పీవో విచారణ

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులోని గుర్రం జయపాలు రెడ్డి ఇంటి విషయంలో స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై నంద్యాల డిఎల్పీవో రాంబాబు శనివారం విచారణ చేపట్టారు. జయపాలురెడ్డి తల్లి రాములమ్మకు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు జయపాలురెడ్డి , మరో కుమారుడు బాలచంద్రరెడ్డి. అయితే తల్లి రాములమ్మ పెద్ద కుమారుడు జయపాలు రెడ్డికి కాకుండా మరో కుమారుడు బాలచంద్ర రెడ్డి కి ఇల్లు రాసి ఇచ్చి, రిజిస్టర్ చేయించడం జరిగింది. అయితే వారసత్వంగా నాకు చెందే ఆస్తిని మీరు ఎలా ధ్రువీకరించారంటూ గ్రామ పంచాయతీ అధికారులపై జయపాలు రెడ్డి జిల్లా కలెక్టర్‌కు స్పందనద్వారా పిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై డిఎల్పీవో రాంబాబు సెక్రటరీ, సిబ్బందిని విచారణ చేశారు. విచారణ చేసి రిపోర్ట్ ను కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని చెప్పారు. కుక్కలకాటుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని కొన్ని కాలనిలలో తాగునీరు సక్రమంగా అందడం లేదని, అందేనీరు కూడా శుద్ధి లేకుండా డైరెక్టుగా కలుషిత నీరు ప్రజలకు అందుతుందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని విలేకరులు డిఎల్పీవోను ప్రశ్నించారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాల్లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు రూ. 1.22 కోట్లు నిధులు మంజూరు కావడంతో మండలంలో మూడు గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఏఏ గ్రామాల్లో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎన్ని వాటర్ ట్యాంకులు అవసరం, పైపులైను ఎంత మేర ఉన్నాయి, ఇంకా ఎన్ని వాటర్ ట్యాంకులు అవసరము, ఎంత మేర పైప్లైన్ ఏర్పాటు చేయాలి సర్వేలో తేల్చారు. ఆ సర్వే ప్రకారం మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో రూ. 57 లక్షలతో పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే పెద్దయమ్మనూరు గ్రామంలో రూ. 32.9 లక్షలు రూపనగుడిలో రూ. 32.1 లక్షలతో వాటర్ ట్యాంకు, పైప్ లైన్ ఏర్పాటుతో పాటు ఇంటింటికి కులాయి కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని ఆర్డబ్ల్యూస్ ఏఈ ఫణీత్ కృష్ణ శనివారం వివరించారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల మండలంలోని కానాల మేజర్ పంచాయతీ గ్రామానికి ఆమ్లెట్ గ్రామమైన హైస్కూల్ కొట్టాల గ్రామంలో శనివారం 63లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజ్లు, ఆర్బీకే సెంటర్లను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. వీరితోపాటు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ దూదేకుల బావమ్మ, వైస్ ఎంపిపి శిరిగిరి రంగారావు, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు %ూరాజూరా% చైర్మన్ జగదీశ్వరరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల మండలం కానాల గ్రామంలో 48 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్, ఆర్బీకే సెంటర్ మరియు హైస్కూల్ కొట్టాలలో 15 లక్షల ఎంపీ నిధులతో ఆయకట్టు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే, ఎంపీలు పేర్కొన్నారు. గతంలో కానాల, మరియు కానాల మజారా గ్రామాల్లో ఆయా గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి హయాంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు. గ్రామ ప్రజల తరుపున వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి ఎంపీకి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డకు చేరుకున్న అహోబిలేశుడి ఉత్సవ పల్లకి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా శనివారం ఉత్సవ పల్లకి పడకండ్ల నుంచి ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకుంది.. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకున్న ఉత్సవ పల్లకికి నంద్యాల విజయ పాల డైరీ చైర్మన్ ఎస్వి జగన్ మోహన్ రెడ్డి దంపతులు, కమిషనర్ రమేష్ బాబు, పుర ప్రముఖులు, నాయకులు ఉత్సవ పల్లకికి భాజభజంత్రీలతో ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోకి వచ్చిన ఉత్సవ పల్లకిని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న తెలుపుపై ఆశీనుల్ని చేశారు. అనంతరం ఎస్వి జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి పూజ నిర్వహించారు. అలాగే డీఎస్పీ వెంకటరామయ్య, పట్టణ సిఐ రమేష్ బాబు, ఎస్సైలు షేక్ నగీనా, వెంకట్ రెడ్డి లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బంది ఉత్సవ పల్లకిలో కొలువైన స్వామివారికి పూజలు నిర్వహించారు. ఉత్సవ పల్లకి పట్టణానికి చేరుకోవడంతో ఎక్కడ చూసినా తిరుణాల వాతావరణం నెలకొంది.

తెరుచుకోని ఆయుర్వేదం తలుపులు

విశాలాంధ్ర-రుద్రవరం : మండల పరిధిలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేదం తలుపులు తెరుచుకోకుండా ప్రజలకు దర్శనమిస్తుంది. కొన్ని నెలల క్రితం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేదం వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి ఇక్కడి నుండి బదిలీ అయ్యారు. దీంతో ఆయుర్వేదం వైద్య అధికారిగా ప్రభుత్వం అధికారిని నియమించినప్పటికీ మొదటి రోజు విధులకు హాజరై ఇంతవరకు విధులకు హాజరు కాకపోవడంతో మునిన తలుపులు నేటికీ తెలుసుకోకపోవడంతో ఆయుర్వేద వైద్యంకోసం వచ్చిన గ్రామస్తులు వెనుదిరిగిపోక తప్పలేదు.

జయహెూ బీసీ సభలతో జోష్ మీదున్న టీడీపీ

సందిగ్ధంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - వెలుగోడు : ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీల ప్రచారం జోరు పెరిగింది. నియోజకవర్గ ములో ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీల మద్యే ప్రధాన పోటీ నెలకొంది. ఇప్పటికే టీడీపీ బుడ్డా రాజశేఖరరెడ్డిని అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయించినట్లు మీడియాలో ప్రచారం జరుగుతుండటంతో జోరు మీదుంది. వైసీపీ ఇంకా అధికారికంగా అభ్యర్థిని ప్రకటించక పోవడంతో నాయకులు, కార్యకర్తల్లో ఇంకా స్పష్టత వీడలేదు. శిల్పా చక్రపాణిరెడ్డికే టిక్కెట్ ఖాయమని, అధిష్టానం ఆయననే అభ్యర్థిగా నిర్ణయిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. కానీ ఇంకా ఎక్కడో కొద్దిగా అనుమానం ఏర్పడుతుంది. వేల్పనూర్‌కు చెందిన బుడ్డా వెంగళరెడ్డి కుమారుడు బుడ్డా శేషిరెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కూడా శ్రీశైలం టిక్కెట్ కోసం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తో కలసి తమ ప్రయత్నాలు చేస్తుండటంతో స్థానిక వైసీపీ కార్యకర్తలు సందిగ్ధంలో పడ్డారు. టీడీపీ నాయకులు బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రచార జోరు పెంచారు. జయహెూ బీసీ సభలు నిర్వహిస్తూ, బీసీల్లో ఆత్మస్తైర్యం నింపుతూ మంచి జోష్ మీదుంది. జయహెూ సభలకు భారీగా స్పందన రావడంతో పాటు బీసీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. పార్టీలోని బీసీ నాయకులే కాక, ఇతర బీసీలు కూడా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని టీడీపీ వర్గాలు చెపుతున్నాయి. దీంతో టీడీపీ నాయకుల్లో జోష్ పెరిగింది.

డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల వంచన

విశాలాంధ్ర - నంద్యాల : డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను సీఎం జగన్ వంచిస్తున్నారని, మెగా డీఎస్సీ కాదు..అదిదగా డీఎస్సీని మాజీ మంత్రి, టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ విమర్శించారు. నంద్యాల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచిచడం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెర తీశారని, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లుగా ఏమి చేయలేదని పేర్కొన్నారు. జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24శాతం ఉందని, నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కల్లబొల్లి మాటలు చెప్పిఅధికారం చేజిక్కించుకుని యువతను మోసం రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే, జగన్ రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చడన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణం లోని వైసీపీ కార్యాలయలంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని ఆత్మకూరు అర్బన్ నూతన సీఐ లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో శ్రీశైల నియోజవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి, శిల్పా భువనేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్ ను కలసిన రెడ్ క్రాస్ కమిటీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓలను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ గా బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్రీనివాసులు, అలాగే డిఆర్ఓ పద్మజ, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డిలను నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందము పుల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల గురించి అధికారులు సవివరంగా అడిగి తెలుసు కున్నారని, అవసరమైన సహాయ సహ కారాలు అందజేస్తామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
e-Procurement Tender Notice

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist., Andhra Pradesh State., inviting Tenders vide, Tender Notice No.

Roc.No. 375/ Special grants/2022-23/2024-E1, Dated. 03-02-2024 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. of works	: 03 work under Special Grant 2022-23
2. Total value of works	: 30 Lakhs under Special Grant 2022-23.
3. Name of Works	: Compound Wall, Toilet, and Gravel Fill in Bethamcherla NP

The First call Bid can Download on AP e-Procurement portal from 03-02-2024 to 17-02-2024 (15.30 Hrs)

Due date for submission of bid 17-02-2024 @ (16:00 Hrs).
Bid Opening Date 17-02-2024 @ (16:30 Hrs).
Please visit www.apeprocurement.gov.in portal for further details.

Name & address of the officers to Contact : Municipal Commissioner : 9110520903.
: Municipal Engineer : 8498987748

Municipal Commissioner
Bethamcherla Nagarapanchayat

Pay water Charges & property tax and D&O trade license fees, encroachment fees and cooperate in the Developmental Activities in Bethamcherla Nagarapanchayat.

మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడం దారుణం

విశాలాంధ్ర–ఆదోని రూరల్ : వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడం వ్యవసాయ రంగాన్ని కుందేలు చేసే దిశలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ అందజేస్తామని రైతులను నమ్మబలికి అధికారం చే చిక్కించుకున్న తర్వాత ఇచ్చిన హామీని విస్మరించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడన్ని ప్రోత్సహించడం దారుణమన్నారు. ఎమ్మిగనూరు మండలం కలగట్లలో రైతు పొలాలలో మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడంతో సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకులు తొలగించినందుకు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయంపై ప్రస్తుతం పెరిగిన పెట్టుబడులను భరించలేక అనుకూలమైన రీతిలో వర్షాలు పడక వ్యవసాయంతో అప్పులను మూట కట్టుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం జరిగిందని ఘాటుగా విమర్శించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వ్యవసాయ రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులను మోసం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని కనుమరుగు చేసే దిశలో పాలక పక్షాలు పూనుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకులపై పెట్టినఅక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని పోలీస్‌లకు విజ్ఞప్తి చేశారు. అక్రమ కేసులు వెనక్కి తీసుకోలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ,మండల కార్యదర్శి సుదర్శన్,కళా రాజు, సీపీఐ సీనియర్ నాయకులు బసాపురం గోపాల్,అధ్యక్ష, కార్యదర్శులు అంజిత్ గౌడ్, రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు మండలంలో రైతులు వినియోగిస్తున్న బోర్లకు ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ మీటరులను అమర్చడం జరిగిందని, ఆవిద్యుత్ మీటర్లను సీపీఐ ఆధ్వర్యంలో తొలగించడంతో సీపీఐ, రైతుసంఘం 8 మంది నాయకులపై అక్రమ కేసులు బనయించడం జరిగిందని, తక్షణమే అక్రమంగా బలయించిన కేసులను ఎత్తివేయాలని నందవరం సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, మండల సహాయ కార్యదర్శి విజయేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అంటూ మాయమాటలు చెప్పి రైతులు వినియోగిస్తున్న బోర్లకు విద్యుత్ మీటర్లను అమర్చి, రైతుల ఉచిత విద్యుత్ పథకాన్ని నీరు కారుస్తున్నాడని, విద్యుత్ మీటర్లు బిగించడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని వారు తెలిపారు. రైతుబాంధవుడు రాజశేఖర్‌రెడ్డి తీసు కొచ్చిన ఉచితవిద్యుత్ పథకాన్ని తూట్లు పొడుస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నికి రైతులు పాడి కడతారని వారి హెచ్చరించారు. అక్రమంగా బనాయించిన సీపీఐ, రైతు సంఘం నాయ కులపై కేసులను ఎత్తివేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ - రాష్ట్రంలో ఎన్నికల వేడి

పూర్తిగా తేలని సీట్ల పంచాయతీ
టీడీపీ - వైసీపీ కార్యకర్తలో గందరగోళం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : మరోవారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఓట్ల జాబితాలో ఉన్న అవకతవకలను సరి చేస్తూ ఎన్నికల కమీషన్ ఓటర్ల జాబితాను సిద్దంచేస్తుంది. దేశ వ్యాప్తంగా ఎన్నికల వేడి ఎక్కుతుండగా.. ఏపీలో ఎన్నికల వేడి మరింత ఎక్కువగానే ఉంది. ఏపీలో ఇటు వేసవి వేడికి ల వేడి జతకలవడంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి మరింత ఎక్కు వైంది. అధికార వైసీపీ మేము సిద్దం అంటూ ఎన్నికల శంఖా రావం పూరిస్తే సంసిద్ధం అంటూ టీడీపీ ఓటర్లను రా కద లిరా అనే నినాదంతో ప్రజల్లో ఎన్నికల వేడి రాజేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలో అధికార వైసీపీ, ప్రతి పక్ష టీడీపీ – జనసేన పార్టీలు తమ తమ అభ్యర్థులను ఎంపి క చేసే విషయంలో తలమునకలైనాయి. అధికార వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికలలో ఒక్క చాన్స్ అనే నినాదంతో బారీ విజయం సాధించారు. అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలపై దృష్టిసారించి లబ్దిదారులకు నేరుగా బటన్‌నొక్కి బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు వేయడంతో లబ్ది దారులు తనను చూసి ఓట్లేస్తారనే ధీమాతో ఉన్నారు. దీంతో అభ్యర్థుల ఎంపికలో సర్వేల పేరుతో అభ్యర్థులను సీట్లను మా ర్పు చేసి 175 సీట్లలో విజయం సాధిస్తామనే ధీమాతో అధి కార వైసీపీ ఉంది. టీడీపీ నేత చంద్రబాబునాయుడు ఆచి తూచి అడుగులు వేస్తూ అభ్యర్థుల ఎంపికలో ప్రతి సీటు ఎం తో అమూల్యమైనదిగా బావించి అడుగులు వేస్తున్నారు. ఉమ్మ డి కర్నూలు జిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాలలో గత ఎన్ని కలలో వైసీపీ క్లీన్‌షిప్ చేసింది. ప్రస్తుతం టీడీపీ 14 నియో జకవర్గాలలో టీడీపీ 9 నియోజకవర్గాలలో దాదాపు అభ్యర్థులు అనధికారికంగా ప్రకటించారు. ఆదోని మీనాక్షినాయుడు, ఆలూరు వీరభద్రగౌడ్ లేక మరొక బీసీ అభ్యర్థికి , మంత్రాలయంలో ఇన్‌చార్జి తిక్కారెడ్డి ఉన్నా, బీసీల నుండి డిమాండ్ ఉండటంతో వాల్మీకి సామాజిక వర్గం నుండి వత్తిడి ఉండటంతో అధిష్టానం సీటు ఎంపికలో పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.డోన్ నియోజకరవర్గంలో ఇన్‌చార్జిదర్మారం సుబ్బా రెడ్డిని చంద్రబాబు అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసింది. మారిన రాజకీయ పరినామాల కారణంగా ఇక్కడి నుండి మా జీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని రంగంలోకి దింపేందుకు అదిష్టానం పరిశీలిస్తున్నట్ల తెలుస్తుంది. కోట్ల కుటుంబం ఆలూరు, డోన్ రెండు సీట్లు ఇస్తే పోటీకి సిద్దంగా ఉన్నామని, ఆలూరు సీటు ఖచ్చితంగా ఇవ్వాలని పట్టుపట్టినట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నిర్ణయంతో సీట్ల కేటాయింపు చేస్తుంటే కోట్ల కుటుంబానికి రెండుసీట్లు కేటాయిస్తే ఈ ప్రభావారం మరి జిల్లాలపై పడే అవకాశం ఉండటంతో అదిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది. నందికొట్కూ రు, కోడుమూరు రిజర్వుడు నియోజకవర్గం అభ్యర్థుల ఎంపిక టీడీపీ ఇబ్బంది కరంగా ఉంది, వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కాకుండా ఇరువురు విద్యావంతులు, ఆర్థికంగా బలమైన అభ్యర్థులను ఇన్‌చార్జులుగా ప్రకటించింది. కోడుమూరు సిట్టింగ్ ఎమ్మెల్యే సుదాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు మణిగాంధీ, మురళీకృష్ణ ఇన్‌చార్జి ఎంపికపై కినుకు వహించారు. నంది కొట్కూరులో కూడా కడపకు చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ ను ఇన్‌చార్జిగా ప్రకటించడంతో అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేఆర్థర్, మాజీ ఎమ్మెల్యేలు వెంకటస్వామిలు వ్యతిరేఖిస్తున్నారు. ఎంపి విషయంలో టీడీపీ కర్నూలు ఎంపీ బీసీ సామాజిక వర్గం ఇచ్చేందుకు సిద్దమైంది. నంద్యాల మాండ్ర శివానంద రెడ్డి, బైరెడ్డిశబరి, కేవీ సుబ్బారెడ్డిలో ఒకరికి సీటు కేటాయించే అవకాశాలు ఉండగా, వైసీపీ కర్నూలు నుండి మేయర్ బీవై రామయ్యను ప్రకటించి నంద్యాల సీటుపై ఇంత వరకు స్పష్టత లేదు. వైసీపీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు , పాణ్యం, బనగానపల్లె, నంద్యాల, డోన్, ఆళ్ళగడ్డ, శ్రీశైలం, మంత్రాలయం, ఆదోని నియోజకవర్గాలలో ఇంత వరకు అభ్యర్థుల ఎంపికపై స్పష్టత లేదు. సిట్టింగ్‌లు బలంగా ఉన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మార్పులలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాలో కూడా జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మిగనూరులో సిట్టింగ్ చెన్న కేశవరెడ్డిని కాకుండా మాజీ ఎంపి బుట్టారేణుకకు ఇన్‌చార్జి బాధ్యతలుఅప్పగించారు. ఆలూరు మంత్రి గుమ్మనూరు జయరాం స్థానంలో చిప్పగిరి జడ్పీటీసీ బి విరూపాక్షి, కోడుమూరు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌ను కాదని ఆదిమూలపు సతీష్, నందికొట్కూరులో ఆర్థర్‌ను కాదని డాక్టర్ సుధీర్‌ను ఇన్‌చార్జిలుగా ప్రకటించారు. పాణ్యం, బనగానపల్లె, ఆళ్ళగడ్డ, డోన్, శ్రీశైలం, ఆదోని, మంత్రాలయం, ,కర్నూలు నియోజకవర్గాలలో సిట్టింగ్‌లనే కొనసాగిస్తారా లేక ఇతరులకు అవకాశం ఇస్తారా అనే విషయంపై ఇంత వరకు స్పష్టత లేదు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని నంద్యాల ఎంపీగా కాని, బనగానపల్లె నుండి పోటీ చేయాలని అదిష్టానం కోరినట్లు పుకార్లు వస్తున్నాయి. బనగానపల్లె నుండి కాటసాని రామిరెడ్డి పోటీచేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఆళ్ళగడ్డలో సిట్టింగ్ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాద్‌రెడ్డి లేక ఆయన తండ్రి ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డిలు బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పాణ్యం, నంద్యాల, శ్రీశైలం, మంత్రాలయం, ఆదోని, డోన్, పత్తికొండ నియోజక వర్గాలలో అభ్యరుల ఎంపికపై అదిష్టానం ఇంత వరకు ప్రక టించకపోవడంతో మరలా సిట్టింగ్‌లకే అవకాశం ఉంటుందనే ప్రచారం ఉంది. ఏది ఏమైనా ఎన్నికలు సమీపిస్తుండగంలో ఇటు అధికారవైసీపీ, అటు ప్రతిపక్ష టీడీపీ- జనసేనా పార్టీలు అభ్యర్థుల ఎంపిపై సర్వేలు చేయిస్తూ కసరత్తు చేస్తున్నాయి. నియోజకవర్గాలో బరిలో నిలిచేది ఎవరూ అనే దానిపై ఇరుపార్టీల కార్యకర్తల్లో, నేతల్లో ఉత్కంట నెలకొంది.

ప్రమాదాలకు కోరలు చాస్తున్న రహదారి

నిత్యం చోటుచేసుకుంటున్న ప్రమాదాలు- వీధిన పడుతున్న వందలాది కుటుంబాలు
ప్రమాదాలు నివారించడంలో విఫలం చెందుతున్న అధికారులు

విశాలాంధ్ర–కల్లూరు : జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని వందలాదిమంది మృత్యువాత పడగా వేలాది కుటుంబాలు వీధిన పడిన పట్టించుకునే నాధుడే కరువయ్యారనె ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మండల పరిధిలోని జాతీయ రహదారి 44 దాదాపు 30 కిలోమీటర్ల మేర విస్తరించి నిత్యం రహదారిపై వేలాది వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. సంతోష్ నగర్ నుండి ఎర్రకత్వ క్రాస్ రోడ్ వరకు కల్లూరు మండలం గుండా జాతీయ రహదారి వెళ్తుంది. నిత్యం వాహనదారులు అడ్డదిడ్డంగా రహదారికి దాటుతుండడంతో పాటు వాహనదారులు మితిమీరిన అతివేగంతో వెళ్తుండడంతో నిత్యం రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎర్రకత్వ క్రాస్ రోడ్డు దగ్గర వాహనాలు క్రాస్ అవ్వడంతో అనేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఉలిందకొండ క్రాస్ రోడ్ జంక్షన్ దగ్గర వాహనాల రద్దీ తీవ్రమై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నాయకల్లు ,కొంగనపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు సరిగా లేకపోవడంతో అతివేగంగా వస్తున్న వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకొని ప్రాణాల సైతం కోల్పోయిన సంఘటనలు నిత్యం దర్శనమిస్తున్నావు. చిన్నటేకూరు, పెద్దటేకూరు, దూపాడు, తిరుమలగిరి, వెంకన్న బావి తదితర పరిసర ప్రాంతాల్లో గ్రామాల్లోని ప్రజలు రహదారికి అటు ఇటు తిరుగుతుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోగా కొంతమంది వికలాంగులుగా జీవిస్తున్నారు. వెంకన్న బావి, లక్ష్మీపురం, తిరుమలగిరి ,రాగ మయూరి, దుపాడు తదితర ప్రాంతాలలో రహదారికి అడ్డంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు నిత్యం అటు ఇటు దాటుతుండడంతో ప్రమాదంలో గురవుతున్నాయి. ఆదమరిస్తే క్షణాల్లో రహదారి దాటే తరుణంలో కంటి రెప్పవాల్సిందే ప్రమాదాలు జరిగే పరిస్థితులు రహదారిపై వందల కిలోమీటర్ల వేగంతో కార్లు లారీలు వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి తడకనపల్లె క్రాస్ రోడ్డు నుండి బస్తిపాడు గ్రామ వెళ్లే రహదారి వరకు నిత్యం వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణాలు సాగిస్తూ ఎదురుగా వస్తున్న వాహనాలు కంట్రోల్ గాక అనేక సంఘటనలు చోటుచేసుకుని మృతి చెందిన కుటుంబాలు కుటుంబ పెద్దలను కోల్పోయి విగత జీవులుగా జీవిస్తున్నారు. చిన్నటేకూరు నుండి కొట్టం కాలేజీ క్రాస్ రోడ్ వరకు నిత్యం ద్విచక్ర వాహనాలు పొలాల నుండి కూలీలను నలుగురు సైతం ఎక్కించుకొని రాంగ్ రూట్లో ప్రయాణాలు పూల తోటలు సాగు చేసిన రైతాంగం పూలను సకాలంలో ఏజెంట్లకు అందజేసేందుకు రోడ్డుకు అడ్డంగా ద్విచక్ర వాహనాలను దాటుతూ ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ క్రాస్ రోడ్ల దగ్గర జీబ్రా గుర్తులు ప్రమాద హెచ్చరిక బోర్డులు సరిగా లేకపోవడంతో రాత్రి వేళలో వెళ్లే వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నాయి. కొన్ని వాహనాలు అర్ధంతరంగా రహదారిపై నిలిచిపోవడంతో వాటిని రోడ్డు సైడ్ కు తొలగించే సిబ్బంది సకాలంలో స్పందించక రహదారిపై వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా జాతీయ రహదారి పై నిత్యం వాహనాలు ఎక్కడో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుని ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్న వాటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టి క్రాస్ రోడ్ల దగ్గర జీబ్రా గుర్తులు సిగ్నల్స్ ను పాడైపోయిన బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి- సీపీఐ

విశాలాంధ్ర– కర్నూలు : సీపీఐ ,రైతుసంఘం నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాధం, జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్నగౌడ్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరు మండలంలో రైతులు వినియోగిస్తున్న బోర్లకు ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ మీటర్ల ను అమర్చడం జరిగిందని ఆ విద్యుత్ మీటర్లను సీపీఐ ఆధ్వర్యంలో తొలగించడంతో అధికారులు సీపీఐ, రైతు సంఘం 8 మంది నాయకులపై అక్రమ కేసులు బనాయించడం జరిగిందని తెలిపారు. తక్షణమే అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వారు కోరారు.

కాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలి -గిడ్డయ్య

విశాలాంధ్ర – కర్నూలు : పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆపాలని ,పాలస్తీనా పై జరుగుతున్న దురాక్రమణపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేసి పుస్తకాన్ని సీపీఐ జిల్లాకార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం,సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాయ కులు చంద్రశేఖర్, వెంకటేష్, నాగరాజు, శివ, అమినాబి, శ్రీనివాసులు పుస్తకం శనివారం విడుదల చేశారు. ఈ సం దర్భంగా జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ పాలస్తీనాపై చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని గగ్గోలు పెడుతున్న ఐక్యరాజ్యసమితి తక్షణమే యుద్ధం ఆపాలని చెప్పినప్పటికీ అమెరికా అండతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పసిపిల్లలని కూడా చూడకుండా దాడులు చేస్తూ హాస్పిటల్లపైన బాంబుల వర్షాలు కురిపిస్తూందన్నారు.పాలస్తీనా-ఘాజానగరాన్ని స్మశాన వాటికగా మార్చిన చరిత్ర అమెరికా కాదన్నారు. ప్రపంచ దేశాలలో ఏదో ఒక దేశం యుద్ధాలు చేయకపోతే అమెరికా దేశంకి మనుగడ ఉండదని అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందన్నారు. ఎప్పుడూ ఏదో ఒక దేశా నికి గొడవలు పెట్టి అమెరికాలో తయారయ్యే మందు గుండు సామాగ్రిని అమ్ముకొని జీవనం కొనసాగిస్తుందన్నారు. అమెరికా ప్రపంచ పటంలోనే లేనటువంటి ఇజ్రాయిల్ దేశం ఆనాడు పాలస్తీనా అధ్యక్షుడు యాసర్ అరాఫత్ యూదులకు అవకాశం కల్పించడం ద్వారా ఈరోజు ఆశ్రయం కల్పించిన వారిపైనే దాడులు చేస్తూ ఆ దేశన్ని నామరూపాలు లేకుండా చేయదానికి అమెరికా కుట్రలో భాగంగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు అమెరికా కుట్రలో భాగమేనన్నారు. తక్షణమే ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని పాలస్తీనా గాజా ప్రజల ఆకలి దప్పుల నుండి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

విశాలాంధ్ర–ఆదోని: ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపే వాహనదారులు హెల్మెట్ సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఆర్టీవో నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి సూచించారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్టీవో ఆఫీస్ నుంచి ఆర్ట్స్ మరియు సైన్స్ కాలేజ్ వరకు బైకు మరియు కారు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ద్విచక్ర వాహనాల్లో నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వేగంగా ద్విచక్ర వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలతో జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని, జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత సీట్‌బెల్ట్ యొక్క ఆవశ్యకత అందరికీ తెలియజేశారు. రోడ్డుభద్రత సంబంధించిన జానపద గేయాలు వినిపిస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తూ, ర్యాలీలో ప్రజలకి రోడ్డు భద్రత పాంప్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుంచి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, వన్ టౌన్ సీఐ తేజమూర్తి, టూ టౌన్ సీఐ డి.గోపినాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యం వికటించి వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర –గోనెగండ్ల: మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో మంగలి ఈశ్వరమ్మ (70) వైద్యం వికటించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మాధవ స్వామి తెలిపారు. శనివారం మంగలి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు మాధవ స్వామి మాట్లాడుతూ గత 5రోజులు క్రితం కూలీ పని ముగించుకొని ఇంటికి వచ్చి గ్రామంలో ఉన్న ఆర్‌ఎంపీ వైద్యులు బందేనావాజ్ దగ్గరికి వెళ్లి జర్వం వచ్చిందని చెప్పగా డాక్టర్ బందేనావాజ్ (సూదిమందు) ఇంజెక్షన్ ఇచ్చిన గంట తర్వాత రియాక్షన్‌అయి సాయంత్రం లోపు జర్వం ఎక్కువ రావడంతో మళ్లీ బందేనావాజ్‌కు చెప్పగా టాబ్లెట్ ఇచ్చి పంపించాడు. జర్వం తగ్గకపోవడం తో ఎమ్మిగనూరు మెడిన హాస్పిటల్ కి వెళ్లి చూపించుకోగా ఆమె ఆరోగ్యం పరిస్థితి సూది మందు వలన రియాక్షన్‌తో ఇన్ఫెక్షన్ అయి కిడ్నీలపై ప్రభావం పడి ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు వెళ్లాలని డాక్టర్ లు సూచించారు.అనంతరం కర్నూలులోని అమీలియా ఆసుపత్రికి వెళ్లి చూపించుకోగా సూది మందు ఇంజెక్షన్‌తో రెండుకిడ్నీలు పూర్తిగా దెబ్బతిని గుండెపై భారం పడిందని ప్రస్తుతం వైద్యం ద్వారా మెరుగుపడక పోవచ్చని డాక్టర్‌లు తెలిపారు.మా అమ్మ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కూమారులు మాధవ స్వామి తెలిపారు.మంగలి ఈశ్వరమ్మ,రామన్న దంపతులకు నలుగురు కుమారులు,ఐదు మంది కుమార్తెలు, సంతానం కలరు.భాధిత కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసులు మాట్లాడుతూ బయట వెళ్లి సెంటిల్ మెంట్ చేసుకోండి చెప్పగా ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు దగ్గరకు వెళ్లారు. సర్పంచ్ నరసన్న ఆచారి, మాజీ సర్పంచ్ దస్తగిరి వద్దకు వెళ్లి మాకు న్యాయం చేయమని కోరగా వారు ఆర్‌ఎంపీ బందేనావాజ్‌కు సన్నిహితులు కావడం తో వారు కూడా చెప్పలేదు.బందేనావాజ్ పెద్ద మనుషులు మాకు వ్యతిరేకంగా కేసులు ఫిర్యాదు చేస్తే మీ అంతు చూస్తామని బెదిరించారు.అన్ని మూసుకొని ఇంట్లో కుర్చో మని హెచ్చరించారు.చనిపోయిన మంగలి ఈశ్వరమ్మ భూస్థాపితం చేసుకోమని చెప్పారు.

న్యాయవాదుల భవిష్యత్తు నిధి పెంచాలి

విశాలాంధ్ర–పత్తికొండ: న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ నుండి డెత్ బెనిఫిట్ ను 10 లక్షల రూపాయలు కు పెంచాలని ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ స్టాంప్ రూ 100 ఉన్నప్పుడు న్యాయవాదుల కు డెత్ బెనిఫిట్ రూ.4 లక్షలు ఉండేదన్నారు. ప్రస్తుతం ఇటీవల జరిగిన రాష్ట్రప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో 100 రూపాయలు ఉన్న వెల్ఫేర్ స్టాంపును 250 రూపాయలు కు పెంచారని,వెల్ఫేర్ స్టాంపును 100 నుండి 250 రూపాయల కు పెంచినా,కేవలం ఒక లక్ష రూపాయలు మాత్రమే డెత్ బెనిఫిట్ పెంచి మొత్తం 5 లక్షలు డెత్ బెనిఫిట్ చేశారని, ఇది చాలా అన్యాయం అన్నారు.100 రూపాయలు వెల్ఫేర్ స్టాంప్ ఉన్నప్పుడు 4 లక్షల డెత్ బెనిఫిట్ వచ్చేదని, స్టాంపును 250 కు పెంచారు కనుక తప్పనిసరిగా న్యాయవాదుల కు డెత్ బెనిఫిట్ 10 లక్షల కు పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు.

తహసీల్దార్ హెూదాకి వన్నెతెచ్చిన ఉత్తమ అధికారి జయన్న

విశాలాంధ్ర – కోడుమూరు : తహసీల్దార్ విధుల పట్ల ఎంతో అంకితభావంతో పని చేస్తూ, బాధ్యతగా వ్యవహరించి ఎన్నో సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో వివరించి తహసిల్దార్ హెూదాకు వన్నె తెచ్చిన వ్యక్తి బి జయన్న అని ఆర్డీవో హరిప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియమావళి మేరకు సత్యసాయి జిల్లా రాయచోటికి బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ బి.జయన్నకు కోడుమూరు మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.డిప్యూటీ తహసీల్దార్ రామాంజ నేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో హరిప్రసాద్,సీఐ మన్సరుద్దీన్, జడ్పిటిసి రఘునాథరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలోనే కాకుండా అనేక ఇతర రెవెన్యూ సమస్యలపై సమర్థవంతంగా దృష్టి సారించి, విధుల్లో ఉత్తమ సేవలు అందించిన తహసిల్దార్ బి జయన్న కర్నూలు రెవెన్యూ డివిజన్లో ఉండడం తమకు గర్వకారణమన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో క్రిష్ణగిరి మండలం

విశాలాంధ్ర –క్రిష్ణగిరి : వైయస్సార్ ప్రభుత్వంలో అభివృద్ధికి ఆమడ దూరంలో క్రిష్ణగిరి మండలం ఉందని జనసేన నాయకుడు గోవిందు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎరుకల చెరువులో యువతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే యువత ముందుకు రావాలని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టి రానున్న ఎన్నికల్లో జనసేన–టీడీపీ ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఆమడదూరంలో అద్వాన స్థితిలో ఉన్న రోడ్లు, ఉపాధి లేక వలసలు వెళ్తున్న ప్రజలు, సరైన పంటలు లేక రైతులు, పండిన పంటకు గిట్టుబాటు ధర లేదు ఎక్కడ కూడా కనిపించని ఉపాధి, యువతకు ఉద్యోగాలు లేవు ఇలా అనేక సమస్యలతో ఈ రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. జనసేన గెలుపే లక్ష్యంగా టీడీపీతో ముందుకు వెళుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, సాయి, సురేంద్ర, బజారి శివ నాగార్జున బాలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మరోమారు విద్యుత్ మీటర్లు తొలగించడానికి సిద్ధం

జి.రంగన్న సీపీఐ పట్టణ కార్యదర్శి

విశాలాంధ్ర–ఎమ్మిగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామంటూనే మరో పక్క రైతులు వినియోగిస్తున్న బోర్లకు విద్యుత్ మీటర్లు ను ఎవరిని మోసం చేయడానికి అమర్చారు జగన్ రెడ్డి,రైతుల బోర్ల దగ్గర విద్యుత్ మీటర్లు ను తొలగిస్తే సీపీఐ ,రైతు సంఘం 8 మంది నాయకులపై కేసులు బనాయించడం ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని,తక్షణమే సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని శనివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, మంత్రాలయం సీపీఐ నాయకులు డి.భాస్కర్ యాదవ్,రైతు సంఘం నాయకులు బీటీ చిన్నన్న, కెసి జబ్బర్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీయుల్లా, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్, ముక్తార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర,రైతు సంఘం నాయకులు మల్లికార్జున గౌడ్,నరసింహులు, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జీ.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో..

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : స్థానిక వెంకయ్యపల్లిలోని జీ.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో లో రెండు వారాలపాటు రీసెర్చ్ మెథడాలజీ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ జనవరి 20 నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగింది. ఇందులో భాగంగా చివరిరోజు వాలిడిక్టరి ఫంక్షన్ నిర్వహించారు. ముఖ్య అతిథి రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జి.వి.ఎం మోహన్ కుమార్, జి పుల్లయ్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబీఏ డిపార్ట్మెంట్ రెండు వారాలపాటు నిర్వహించిన ఈవర్క్ షాప్ పరిశోధన చేయడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఎంబీఏ విద్యార్థులు పురోగతి చెందాలంటే సి.లాంగ్వేజ్, ఎస్ క్యూఎల్ లాంటి ప్రోగ్రామ్స్ ఏవి అవసరం లేదన్నారు. డిజిటల్ మార్కెటింగ్ పైన డేటా అనలిటిక్స్‌పై పవర్ బిఐపై పట్టు సాధించగలిగితే ఇంజనీరింగ్ విద్యార్థుల లకు దీటుగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులందరూ డిజిటల్ మార్కెటింగ్ లో నైపుణ్యం సాధించాలని పరిశోధనకు ఎంతో దోహదపడే బిగ్ డేటా అనలిటిక్స్ పై పట్టు సాధించాలని విద్యార్థులను సూచించారు. ఎంబీఏ విభాగంలో ఫుల్ స్టాక్ డెవలపర్ పై పట్టు సాధించగలిగితే అవకాశాలకు ఆకాశమే హద్దని పేర్కొన్నారు. డాక్టర్ ఎం. గిరిధర్ కుమార్ ఎంబీఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Goverment of Andhra Pradesh
INSURANCE MEDICAL SERVICES DEPARTMENT
E.S.I DISPENSARY, GONDIPARLA, KURNOOL.
ADVERTISEMENT

Applications are invited for letting out private building for rent to E.S.IDispensary, Gondiparla, Kurnool a carpet area of 1600 Sq.ft. house/building is required preferably in ground floor to accommodate this office in main areas of Kurnool with the space for vehicle parking (Car and Bikes) as per the rates prescribed by Go. Ms. No.37, Finance (FMU-TR&B) Department, Dated 07-03-2016,Govt. of Andhra Pradesh.

NOTE: Last date for submission of applications is 12-2-24 by 3 pm at ESI Dispensary, Gondiparla, 64/158, fort, Near old bustand, KURNOOL - 518001.

Further Interested parties may Contact **Dr. C. Ravi Theja,** Incharge Medical Officer, ESI Dispensary, Gondiparla, Kurnool, Mobile No: **9440993613** for clarification.

Sd/- Incharge Medical Officer,
E.S.I Dispensary, Gondiparla, KURNOOL.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 04, ఫిబ్రవరి 2024

కాటసానిపై భూకబ్జాల ఆరోపణలను నిరూపించటానికి సిద్ధం - గౌరు దంపతులు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై వచ్చిన భూకబ్జా ఆరోపణలు నిరూపించడానికి తాము సిద్ధమని గౌరు దంపతులు గౌరువెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టీడీపీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. ఎమ్మెల్యే కాటసాని మీడియా సమావేశం లో మాట్లాడుతు గౌరు దంపతులు భూ కబ్జాలపై నిరాధారణ ఆరోపణలు నా పైన చేస్తున్నారని, భూకబ్జాలు తాను కాని, తన అనుచరులుకాని చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలకు మరియు నా ఆస్తులు ఇవ్వడానికి సిద్ధం అని ఛాలెంజ్ చేశారు . దీనిపై శనివారం గౌరు చరిత ,వెంకట రెడ్డి దంపతులు మాధవి నగర్ స్వగృహంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కబ్జాల ఆరోపణలపైన చర్చకు సిద్ధమన్నారు. పాణ్యం నియోజవర్గంలోని దూపాడు లో 139 సర్వే లో,లక్ష్మీపురం 789 సర్వే లో హరినాథ్ రెడ్డి ఎన్నారై ప్లాట్ ను కబ్జా ,ఓర్వకల్ మండలం వక్ఫ్ బోర్డు భూమి... ఇలా చాలా ఉన్నాయన్నారు. మొదటగా చర్చకు వచ్చి మీరు కబ్జా చేసిన భూమిని వారికీ వ్రాసి బాధితులకు న్యాయం చేయాలనీ తెలిపారు. 6సార్లు ఎమ్మెల్యే అంటూ చెప్పుకుంటున్న కాటసాని ఏం చేశారో చెప్పాలన్నారు. గోరుకల్లు రిజర్వాయర్‌ను 115 కోట్లతో టీడీపీ నిర్మాణం చేసిందన్నారు.90 కోట్ల తో ప్రతిపాదనలు .టిడిపి హాయంలోనే పాణ్యం డెవలప్ మెంట్ జరిగింది .మీ హయాంలో ఏం జరిగిందో చెప్పాలన్నారు.. గొప్పలు చెప్పుకోవడం కాదన్నారు. ఇళ్ల పట్టాలు ఇస్తాం. ఎన్నికల్లో మళ్లీ వైసీపీ కి ఓటు వేయండని కొత్త నాటకం.ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.మీరు మీ అనుచరులు చేసిన కబ్జాలపై ఏప్పుడైనా చర్చలకు సిద్ధమన్నారు. సమావేశంలో ఓర్వకల్లు మండల నాయకులు పాలకొలను సుధాకర్ రెడ్డి,నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, గడివేముల మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, కల్లూరు మాజీ ఎంపీపీ మాదేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -ఆలూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుజేస్తోందని వైఎస్ఆర్సిపి జిల్లా కోఆర్డినేటర్ మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోనే ఉమా కళ్యాణ మండపంలో నియోజకవర్గ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు నాయకులతో విస్తృత సాయి సమావేశాన్ని ఆలూరు వైయస్సార్సీపీ సమన్వయకర్త జడ్పిటిసి బి. విరుపాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఈ సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి జిల్లా కోఆర్డినేటర్ మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి, కర్నూలు మేయర్ బివై రామయ్య, మహిళా నాయకురాలు కప్పట్రాలు బొజ్జమ్మ, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి లను ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా కోఆర్డినేటర్ మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యలను ఎప్పటికీ అప్పుడే పరిష్కరిస్తూ సుపరిపాల సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు నమ్మి ప్రజలు 151 సీటు ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసే దమ్ము టిడిపి కి లేక పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ తో చంద్రబాబు జతకట్టి జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి గుమ్మనూరు జయరాం కు గౌరవంగా అధిష్టానం కర్నూలు ఎంపీ స్థానం కేటాయించిందని, జగన్మోహన్ రెడ్డి పార్టీలోనే మంత్రి గుమ్మనూరు జయరాం ఉంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కర్నూలు మేయర్ బివై రామయ్య, మహిళా నాయకురాలు కప్పట్రాలు బొజ్జమ్మ, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో తాగునీటి తలెత్తకుండా చూడండి

విశాలాంధ్ర-కర్నూలు జిల్లా పరిషత్తు : రానున్న వేసవిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడ తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం జడ్పీ సీఈవో నాసరరెడ్డి, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి ఉత్తర్వుల మేరకు గ్రామీణ అభివృద్ధి వ్యవసాయం సాంఘిక సంక్షేమం విద్య వైద్య మహిళల అభివృద్ధి శిశు సంక్షేమం ఆర్థికపనానిక పనుల సంబంధించిన శాఖలపై సమీక్ష నిర్వహించారు ఈ సమావేశానికి సమావేశాలకు సంబంధిత స్థాయి సంఘాల చైర్ పర్సన్లు సభ్యులు ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

ముమ్మరంగా జరుగుతున్న జగనన్న లేఔట్ రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద మేజర్ పంచాయతీ పరిధిలోని జగనన్న శాశ్వత ఇంటి పట్టాల కోసం రిజిస్ట్రేషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి జగనన్న కాలనీలో అర్హులైన 615 మందికి జగనన్న ఇంటి పట్టాలని రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ జగనన్న ఇంటి పట్టాలు పొందిన వారికి రిజిస్ట్రేషన్ చేయి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు బిజీ బిజీగాఉన్నారు. జగనన్న ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేస్తే ఈసంతకాలతో రిజిస్ట్రేషన్ అవుతుందని భవిష్యత్తులో లబ్ధిదారులకు ఎలాంటి డోకా ఉండాలని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఇప్పటికి వంద మందికి ఈ రిజిస్ట్రేషన్ చేశామని అన్నారు జగనన్న ఇంటి పొట్ట పొందిన లబ్ధిదారులు ఈనెల 12లోపు ఈ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చలువాది రంగమ్మ,ఉప సర్పంచ్ మీనాక్షమ్మ,వైకాపా నాయకుడు పంపాపతి, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, వీఆర్వో లక్ష్మీనారాయణ రెడ్డి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ హుస్సేన్, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మన్న ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల: జనవరి 31 నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి ఆడుదామ ఆంధ్ర క్రీడా పోటీలు శనివారంతో ముగిసాయని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పద్మావతినగర్ లోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ట్రోఫీలు మెడల్స్, సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆర్డిఓ మల్లికార్జునరెడ్డి, స్కూల్ గేమ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మరియు పీడీలు, సంబంధిత జట్ల శిక్షకులు, మేనేజర్లు, జిల్లా క్రీడాపురాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి మైనార్టీలు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : ఆదోని నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే టీడీపీతోనే సాధ్యమని నమ్మకంతోనే టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో మైనార్టీ ఆయాసంఘాలు పూర్తిస్థాయిలో టీడీపీకి మద్దతు తెలుపుతున్నట్లు మైనార్టీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు జావిద్,షాబుదాన్, ఖలీల్, నరసింహులు, మహబూబ్ తెలియజేశారు.శనివారం గుడిసె కృష్ణమ్మ నివాసంలో బార్పేట్, హవన్నపేట్, ఖాజీపుర ,గోకర్ జెండా, కౌడల్పేట్ కాలనీలకు చెందిన అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారి విన్నపన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణంలో ఐదు వార్డుల నందు ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఉన్నారని, టిడిపి పార్టీకి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పుకొచ్చారు. అనంతరం టిడిపి మజీ ఇంచార్జ్ గుడిసి కృష్ణమ్మ, సోదరుడు టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు కు ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గోపాల్,మురళి, సాదిక్ వలి, సైనుల్లాల్తాఫ్,సిరాజ్,వీరేష్, బాలాజీ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది

విశాలాంధ్ర-డోన్: వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని టీడీపీ యువ నేత గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం"బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం" డోన్ పట్టణలో 22వ వార్డులో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మన్నే గౌతమ్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనలో ప్రజలు విసుగు చెందారన్నారు.ఎన్నికలకు తాము సిద్ధమని జగన్ రెడ్డి, వైసిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచక పాలన స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. ఆంధ్రరాష్ట్రన్ని నాశనం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని, గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తచేయలేదని , అదే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చుంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తయేవని అన్నారు.టీడీపి హయాములో ఉచితంగా దొరికే ఇసుక ఇపుడు సామాన్యునికి అందినంత ధరకు చేరిందని అన్నారు. అసమర్థ పాలన వలన అప్పులు పెరిగి ,వాటికి వడ్డీలు భారీగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో పట్టణ కమిటీ నాయకులు నాగేంద్ర, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, దస్తగిరి, షేక్షావలి,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ లు పాల్గొన్నారు.

ప్రముఖులను కలిసిన యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలోని వైసీపీ సీనియర్ నాయకులు మైలవరం సూర్యనారాయణని, లావణ్యక్లాత్ స్టోర్స్ అధినేత సాయి గణపతిరాజు, బాలాజీ రైస్ మిల్ అధినేత బచ్చుశంకరయ్యల ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా నియోజవర్గ నాయకులు శిల్పా కార్తిక్ రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎండియూ ఆపరేటర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :నిత్యావసర సరుకులు పంపిణీ సక్రమంగా అందించని ఎండియూ ఆపరేటర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మని ఎమ్మిగనూరు మండల తహశీల్దార్ కె.ఆంజనేయులు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని వెంకటాపురం ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్న అబ్దుల్ గఫార్ పై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన స్థానిక మండల తహశీల్దార్ కె.ఆంజనేయులు శుక్రవారం 6,8,18 దుకాణాల కు సంబంధించి పంపిణీ చేసే కో ఆపరేటివ్ స్టోర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కె.ఆంజనేయులు మాట్లాడుతూ మొత్తం ఎమ్మిగనూరు లో 31ఎండియూ వాహనాలు ఉన్నాయని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి సరుకులను పంపిణీ చేయాలని,కానీ అబ్దుల్ గఫార్ అనే ఎండియూ ఆపరేటర్ రెండు రోజులైనా ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్న అబ్దుల్ గఫార్ పై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రోజు తనిఖీ చేశామని, అందులో భాగంగా ఎండియూ అపరేటర్ అబ్దుల్ గఫార్ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే నిత్యా వసర సరుకులు పంపిణీ చేయకుండా ఉన్నందున మేమే స్వయంగా కో ఆపరేటివ్ స్టోర్ దగ్గరే మహిళా పోలీస్ ద్వారా థంబ్ వేయించి అప్డేట్ చేయించి ప్రజలకు నిత్యా వసర సరుకులను పంపిణీ చేయించామని తెలిపారు.అలాగే ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్న అబ్దుల్ గఫార్ పై చర్యలకు రిపోర్ట్ ను సబ్ కలెక్టర్ కు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.తహశీల్దార్ వెంట వీఆర్వో షెక్షావలి, మహిళా పోలీస్, డీలర్లు ఆదెప్ప, శివరాజప్ప లు ఉన్నారు.

ప్రజలు టీడీపీ వైపే ఉన్నారు- కోట్ల సుజాతమ్మ గెలుపు తథ్యం

విశాలాంధ్ర- హొళగుంద : రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మ గెలవడం తథ్యమని మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యఅన్నారు.శనివారం వైద్య శాల్లో పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోని వందవాగరిలో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన జయహెూ బీసీ సభ విజయవంతమైంద నందుకు టీడీపీ నాయకులకు కార్యకర్తలకు ప్రజా సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జయహెూ బీసీ సభలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని సంపూర్ణ మద్దతు పలికారన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల ఘనవిజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో సర్పంచు సుధాకర్ టీడీపీ నాయకులు రామలింగారెడ్డి,సత్యనారాయణరెడ్డి, వీరేంద్ర, మహమ్మదాదం, హనుమంత, తిక్క స్వామి, హుస్సేన్ పీరా, కురువ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-పాణ్యం : పాణ్యం మండల ఎంపీడీవోగా భాగ్యలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న దస్తగిరి అనంతపురం జిల్లా పుట్లూరు మండలానికి బదిలీ కావడం జరిగింది.ఈ సందర్భంగా విలేకరులతో ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లా డుతూ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తూ పాణ్యంకు బదిలీ కావడం జరిగిందన్నారు. మండల పంచాయతీ అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

మండల అభివృద్ధి అధికారిగా బారెన్ సాహెబ్

విశాలాంధ్ర - చిప్పగిరి: చిప్పగిరి మండల అభివృద్ధి అధికారిగా బారెన్ సాహెబ్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మండల అభివృద్ధి అధికారి బారెన్ సాహెబ్ మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గం సమన్వయకర్త చిప్పగిరి జడ్పిటిసి సభ్యులు వీరుపాక్షిని కలిసి సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బారెన్ సాహెబ్ మాట్లాడుతూ చిప్పగిరి మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కొండయ్య అనంతపురం జిల్లాకు బదిలీ కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల్లో నేరస్వభావాన్ని నిమంత్రించాలి

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్ట్ లోని లోక్ అదాలత్ కోర్టు ప్రాంగణంలో పోలీసులకు బాలల్లో నేరస్వభావాన్ని నియంత్రించడం పై శిక్షణ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సి.హెచ్. వెంకట నాగ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మెజిస్ట్రేట్ టీ. జ్యోత్న్న దేవి, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా వినియోగ సేవలు అధ్యక్షుడు వెంకట హరినాథ్, కర్నూల్ బాలుర అబ్జర్వేషన్ హెూమ్స్ సూపరిండెంట్ హుస్సేన్ భాష, చైర్ పర్సన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జుబేదా బేగం, దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి. ఐ. సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట లక్ష్మమ్మ, సైకియాట్రిస్ట్ డాక్టర్ యతిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల నేరస్తుల్లో వుండే నేర స్వభావాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి కౌన్సిలింగ్, విద్యాబోధన ద్వారా వారిలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుందని, అలాగే బాల నేరస్తుల్లో దారి తప్పిన బాలలో నేర స్వభావాన్ని నియంత్రించి మంచి మార్గంలో నడిపించేందుకు అందరు కృషి చేయాలని అన్నారు. అనంతరం పోలీసులకు, న్యాయ విద్యార్థులకు, పారా లీగల్ వాలంటీర్స్ కు జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015, ఫోక్సో ఆక్ట్ 2012, ముందస్తు అరెస్టు, అరెస్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పోలీసులు, న్యాయవిద్యార్థులు, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి పారా లీగల్ వాలంటరీస్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ రమణయ్య మృతికి కారకులైన దుండగులను శిక్షించాలి

విశాలాంధ్ర-కల్లూరు: విజయనగరం జిల్లాలో తహశీల్దార్ రమణయ్యను కొట్టిచంపిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి ఉరి తీయాలని కల్లూరు మండలం ఇన్చార్జి తహశీల్దార్ గిరికుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్ గిరికుమార్‌రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ మృతికి నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం తెలియజేసి నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ సందర్భంగా గిరికుమార్ రెడ్డి మాట్లాడుతూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజలకు న్యాయం చేస్తూ వారి అండగా నిలుస్తున్న రెవిన్యూ అధికారులపై ఓర్వలేని దుండగులు ప్రాణాల సైతం తీసేందుకు సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. దుండగులను ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తక్షణమే అదుపులోకి తీసుకొని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేవడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రజాక్, వీఆర్వో మధుసూదన్, సిబ్బంది పకీరయ్య, అసముద్దీన్, రంగస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు రుసుం రద్దు- ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి నుండి చిరు వ్యాపారులు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి ఇప్పటి నుండి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గృహంలో కలిసి మున్సిపాలిటీ కౌన్సిల్ నందు చిరు వ్యాపారులకు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారులకు రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఇకనుండి ఎవరైనా అక్రమంగా రుసుము వసూలు చేస్తే మున్సిపల్ చైర్మెన్ కు, అధికారులకు, కౌన్సిలర్లకు లేదా మీ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేయవచ్చన్నారు. ఈ నిర్ణయం ఇలాగే కొనసాగుతుందని చెప్పారు. నంద్యాలలో శిల్పా కుటుంబం వ్యాపారులను ఎటువంటి ఇబ్బంది కలిగించలేదని, ఎవరి పొట్టలు కొట్టలేదని, కబ్జాలకు పాల్పడలేదని, శిల్పా కుటుంబం ప్రజా సేవలో గత 25సంవత్సరాలుగా శిల్పా సేవా సమితి ద్వారా సేవలు అందిస్తూ నేటికి కొనసాగిస్తున్నామని తెలిపారు. మంచి పనులు చేస్తున్న మమ్మల్ని మరువరాదని రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమల్ల రహీం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు పుసులూరులో టీడీపీ భారీ బహిరంగ సభ

విశాలాంధ్ర - కల్లూరు: ఈనెల 4న పుసులూరు గ్రామంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు ముఖ్య అతిథులుగా వస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకుల అరాచకాలను తిప్పికొట్టేందుకు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకుల విధివిధానాలు ఎంతో ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు., బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో మండల స్థాయిలోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఏకతాటికి తీసుకొచ్చేందుకు పుసులూరు గ్రామంలో పెద్ద ఎత్తున భారీ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా కదిలి వచ్చి పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీని గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారు..!

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 1వ వార్డు ఖండేరిలో నగరమా మేలుకో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు అడ్డా అనుకుంటున్న ఈ ప్రాంతంలో ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అర్హులకు పింఛన్లు లేక, ఇళ్ల పట్టాలు అందక, ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నా సొంత గృహాలు లేక ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని భరత్ తెలిపారు. ప్రజల్లోకి వెళ్లి ఓటు అడుగుతుంటే తప్పకుండా టిడిపికి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, కర్నూల్లో తాను ఎమ్మెల్యే అవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, అబ్బాస్, వార్డు నేతలు మారుతీ శర్మ, భాస్కర్, మున్నా, ప్రభాకర్, ఆనంద్, అయాత్ బీ, కిరణ్, రమీజ్ బాషా, బాలు, ఆనంద్, సాయి, పౌలు, మల్లికార్జున, జనసైనికుడు ప్రకాశ్, బూత్ ఇంచార్జీలు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి విద్యార్థులకు ఆదర్శం

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రంలోని తువ్వపల్లి లో ఉన్న ఆదర్శ పాఠశాల దిన దినానికి రూపురేఖలు మారుతూ అటు విద్యలోనూ, ఇటు క్రీడలలోను ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ రేపటి విద్యార్థులకు ఆదర్శ పాఠశాల ఆదర్శంగా మారుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా పాఠశాలలో అభ్యసిస్తున్న అనేకమంది విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయిలో రాణిస్తూ అటు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు సాధించి పెడుతున్నారు. విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలిచిన పాఠశాల కావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం. శనివారం స్థానిక పాఠశాల నాగేశ్వరరావు మాట్లాడుతూ పి ఎం శ్రీ లో భాగంగా పాఠశాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం ఇందులో భాగంగానే విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో ప్రత్యేకంగా జెసిబి ని ఏర్పాటు చేసి క్రీడా మైదానాన్ని విద్యార్థులకు అనుకూలంగా ఉండేటట్లు సుందరంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆదర్శ పాఠశాల రూపు రేఖలు విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండేటట్లు మార్చడం జరుగుతుందని ఆయన తెలిపారు . అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకమైన 'పీఎం-శ్రీ'లో భాగంగా, ఎన్.ఈ పి.అమలులో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో మొదటి విడతలో రుద్రవరం ఆదర్శ పాఠశాలను ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు.వీటి ద్వారా విద్యార్థులకు సమగ్రమైన, వినూత్నమైన విధానాల్లో, సృజనాత్మకతను ప్రోత్సహించేలా, అన్ని స్థాయిల్లో విద్యార్థులకు సమానమైన, నాణ్యమైన విద్యనందిస్తూ.. సంపూర్ణమైన పరివర్తన తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్రం, రాష్ట్ర సహాయ సహకారాలతో పాఠశాల ముందుకెళ్తోంది అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి చేదోడు వాదోడుగా ఉంటున్న చైర్మన్ ఎం. వాసు, విద్యార్థులు విద్యలో నైపుణ్యతకు కృషి చేస్తున్న వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్ , కిరణ్ కుమార్ పి. ఈ టి శ్రీనివాసులకు

సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.